క్లుప్తంగా

తస్మాత్ జాగ్రత్త..!



పోలీసులు ముద్రించిన బ్రోచర్

మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందే. కాగా సైబర్ నేరగాళ్లు ఇదే అదునుగా భావించి ప్రజలను మోసం చేయాలని చూస్తారని, ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దని, తస్మాత్ జాగ్రత్త అంటూ జిల్లా పోలీసులు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు తస్మాత్ జాగ్రత్త.. కుటుంబ సర్వే అంటూ సైబర్ నేరగాళ్ల మోసాల పేరిట బ్రోచర్లను తయారుచేసి సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్ట్ చేశారు. కుటుంబ సర్వే అంటూ సైబర్ నేరగాళ్లు ఫ్రాడ్ లింకులను పంపిస్తున్నారని, లింకు క్లిక్ చేస్తే ప్రజల ఖాతాల్లో డబ్బులు మాయం అవుతాయని సూచిస్తున్నారు.

శ్రీవారికి తులసీమాలతో అలంకరణ



మహబూబాబాద్ రూరల్: శ్రీవేంకటేశ్వరస్వామి వారి జన్మనక్షత్రమైన శ్రవణ నక్షత్రం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయంలో శ్రవణ నక్షత్ర పూజలు శనివారం వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీ.కృష్ణప్రసాద్ అభిషేకం నిర్వహించారు. స్వామివారిని తులసీమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

బియ్యం అందజేత



కేసముద్రం: కేసముద్రంవిలేజ్ శివారు చైతన్యనగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ అనే నిరుపేద మహిళ ఇటీవల మృతి చెందింది. ఈమేరకు స్పందించిన టీపీసీసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్నయాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, క్వింటా బియ్యాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మాసాడి శ్రీనివాస్, బైరు వెంకన్న, కత్తెరశాల శ్రీనివాస్, మహేందర్, ధర్మారెడ్డి, కట్టయ్య, వెంకన్న, సంపత్, సారయ్య, స్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనలు



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటులో ఎమ్మెల్యే మురళీనాయక్ భూమిక పోషించారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. ఎమ్మెల్యేగా నామినేషన్ వేసి సంవత్సరం అయిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు శనివారం మొక్క బహూకరించి అభినందనలు తెలియజేశాడు. కార్యక్రమంలో ధరంసోత్ నారాయణ్ సింగ్, కొండి సాయికిరణ్ పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నర్సింహులపేట: గీత కార్మిక సంఘం సమస్యలను పరిష్కరించాలని గీత కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షుడు డొనికెన రామన్న అన్నారు. మండల కేంద్రంలో శనివారం సంఘం జిల్లా 67వ వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. సీరోల్ మండలంలో నవంబర్ 29వ తేదీన నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని గీత కార్మికులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో గాడిపల్లి రవి, చిర్ర సతీష్, ఉపేందర్, పురుషోత్తం, ప్రభాకర్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత



కొత్తగూడ: కొత్తగూడ–నర్సంపేట ప్రధాన రహదారిలో గుంతలను జవహర్‌లాల్ నెహ్రూ యువజన సంఘం కార్యకర్తలు శనివారం శ్రమదానం చేసి పూడ్చారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు మల్లెల రణధీర్ మాట్లాడుతూ.. గాదెవాగు ప్రవాహానికి రోడ్డు గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. దీంతో సంఘం ఆధ్వర్యంలో గుంతలు పూడ్చి రోడ్డుకు ఇరువైపుల మట్టి చదును చేశామన్నారు. యువత సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే విధంగా జేఎల్ఎస్‌వైసీ కృషి చేస్తుందన్నారు.

సౌకర్యాలు ఫుల్.. వైద్యులు నిల్

- పది మంది డాక్టర్లకు ముగ్గురితో వైద్యసేవలు
- ఇబ్బందులు పడుతున్న రోగులు


గార్ల సీహెచ్‌సీ

గార్ల: రాష్ట్ర ప్రభుత్వం 3నెలల క్రితం వైద్యుల బదిలీలు చేపట్టడంతో, గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో కేవలం ముగ్గురు డాక్టర్లు మాత్రమే మిగిలారు. దీంతో రాత్రి సమయంలో డాక్టర్లు డ్యూటీలో ఉండకపోవడంతో అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న ముగ్గురు డాక్టర్లలో ఇద్దరు డాక్టర్లు డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. దీనికి తోడు ఆస్పత్రిలో మందుల కొరత తీవ్రంగా ఉంది. సెలెన్ బాటిల్ పెట్టేందుకు సెలెన్ కిట్లు, సిరంజీలు సైతం లేకపోవడంతో రోగులు బయట మెడికల్ షాపుకు వెళ్లి కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. 4ఏళ్ల క్రితం సకల సౌకర్యాలతో రూ.5కోట్లు వెచ్చించి నిర్మించిన గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రి 2ఏళ్ల క్రితం వైద్య విధాన పరిషత్‌లోకి అప్‌గ్రేడ్ అయ్యింది. మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రి మెడికల్ కళాశాల కావడంతో, అక్కడి వైద్యులను డిప్యూటేషన్‌పై గార్ల సీహెచ్‌సీకి పంపారు. దీంతో మండలంలోని 50వేల మంది ప్రజలు సీహెచ్‌సీలో ఏడాదిపాటు సక్రమంగా వైద్యసేవలు పొందారు. సీహెచ్‌సీలో మంచివైద్యం లభిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం 3నెలల క్రితం డాక్టర్ల బదిలీలు చేపట్టింది. బదిలీల ప్రక్రియ ఆన్‌లైన్‌లో గార్ల సీహెచ్‌సీకి క్యాడర్ స్ట్రెంత్ లేదనే సాకుతో డాక్టర్ల బదిలీల ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌లో గార్ల సీహెచ్‌సీ పేరు లేకపోవడంతో డాక్టర్లు ఎవ్వరు గార్ల సీహెచ్‌సీకి రాలేదు. దీంతో బదిలీల్లో 10 మంది డాక్టర్లలో 9 మంది డాక్టర్లు వెళ్లిపోయారు. ఇక ఆస్పత్రిలో ఒక డాక్టర్ మాత్రమే మిగలడంతో, జిల్లా ఆస్పత్రి నుంచి మరో ఇద్దరు వైద్యులను డిప్యూటేషన్‌పై జిల్లా డీసీహెచ్ఎస్ వెంకట్రాములు నియమించారు. అయితే ఈ ముగ్గురు డాక్టర్లు ఉదయం వచ్చి మధ్యాహ్నం ఇళ్లకు వెళ్లిపోతున్నారు. రాత్రి సమయంలో నర్సులు తప్ప వైద్యులు ఎవ్వరూ ఉండటం లేదు. వైద్యుల ఖాళీలను భర్తీ చేసి మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వివిధ పార్టీల నాయకులు, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పేదల పాలిట వరం 'సీఎంఆర్‌ఎఫ్'

- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మొదలుపెట్టారని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. వైఎస్సార్ తీసుకువచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గం రూ.10లక్షలకు పెంచి పేదలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతు రుణమాఫీ రూ.18వేల కోట్ల వరకు అమలైందని, మిగిలిన రూ.13వేల కోట్లను కూడా త్వరలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నేతలు అక్రమంగా కబ్జాలు చేసిన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. కబ్జాకోరుల పనిపడతామని, వారు తిన్న ప్రతి సెంటు భూమిని కక్కిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, వెంకన్న, సతీష్, నాయకులు సురేందర్, వెంకటరెడ్డి, మహేందర్, రమేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు విడుదల చేయండి


నిరసన తెలుపుతున్న నాయకులు

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన రూ.50కోట్ల నిధుల విడుదల జాప్యంపై సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50కోట్లు ఇస్తామని ప్రకటించి బూటకపు జీఓ ఇచ్చి కేసీఆర్, కేటీఆర్ నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. నిధులు వస్తాయని వార్డుల్లో పనులకు టెండర్లు పూర్తి చేసి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ నిధులు వస్తున్నాయంటూ ప్రజలను మోసం చేశారన్నారు. అభివృద్ధి పనుల కోసం ఏర్పాటు చేసిన పైలాన్ కోసం నిధులు ఖర్చు చేసిన అభివృద్ధి నిధులు రాలేదని విమర్శించాడు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మీ, వీరవెల్లి రవి, నర్ర శ్రావణ్, వెలుగు శ్రావన్, మేక వీరన్న, మాలోత్ రవీందర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



కురవి: మండలంలోని రాజోలు జెడ్పీహైస్కూల్‌కి చెందిన డి.హైమావతి అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఆళ్ల రవికుమార్, పీడీ కాశీనాథ్ తెలిపారు. ఈనెల 10, 11వ తేదీల్లో హైదరాబాద్‌లోని మల్కాజిగిరిలో జరగనున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు శనివారం విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

డోర్నకల్‌లో..



డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి రగ్బీ పోటీల్లో జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు బి.నవీన్, డి.బిందు ప్రతిభ కనబర్చి ఎంపికయ్యారు. హెచ్ఎం బండి నర్సింహరావు, పీడీ రవికుమార్ అభినందించారు.

గుంత తవ్వారు.. వదిలేశారు


తవ్వి వదిలేసిన మిషన్ భగీరథ గుంత

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నర్సంపేట రోడ్డు రామచంద్రపురం కాలనీ ప్రధాన రోడ్డులో కొద్ది రోజుల క్రితం మిషన్ భగిరథ లీకేజీ అయింది. దీంతో గుంత తీసి పైపులకు మరమ్మతులు చేశారు. తీసిన గుంత పూడ్చకపోవడంతో మళ్లీ వాటర్ లీక్ అవుతుంది. గుంతను పూడ్చకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా సలార్‌తండా మిషన్ భగీరథ 900 ఎంఎమ్ పైపు లీకేజీ కారణంగా జిల్లా కేంద్రంలోని 36 వార్డులకు మంచి నీరు సరఫరా బంద్ కావడం లేదు.

11నుంచి జోనల్‌స్థాయి క్రీడా పోటీలు


మాట్లాడుతున్న స్వరూపరాణి

మరిపెడ: ఈనెల 11నుంచి 14వరకు మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులం స్కూల్, కళాశాలలో నిర్వహించే 10వ జోనల్‌స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ భద్రాద్రి జోనల్ అధికారిని స్వరూపరాణి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్లగడ్డ తండా స్టేజి వద్ద సోషల్ వెల్ఫేర్ గురుకులం ప్రిన్సిపాల్ దయాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 6 జిల్లాల నుంచి 11 విద్యా సంస్థలు, 935 మంది విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనున్నట్లు ఆమె వివరించారు. క్రీడలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్, కలెక్టర్, ఎస్పీ హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దయాకర్, డిప్యూటీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వి.రవి, వెంకటేశ్వరరావు, నరేందర్ పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా రాంమూర్తి



నెహ్రూసెంటర్: సీపీఎం మహబూబాబాద్ మండల కార్యదర్శిగా దుడ్డెల రాంమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన పార్టీ మండల 8వ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ప్రజాసమస్యలపై పోరాడుదాం


మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న కొత్తపల్లి రవి

మహబూబాబాద్ రూరల్: అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వీఎస్.లక్ష్మీపురం గ్రామంలో బట్టు అంజయ్య (సురేషన్న) స్మారక స్థూపం వద్ద గ్రామ సీనియర్ నాయకులు కొండ నరసయ్య శనివారం పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు యాకయ్య, వెంకటేశ్వర్లు, నరసయ్య, వెంకన్న పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకోవాలి

దంతాలపల్లి: సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ నాయకులు ఉడుగుల రాములు, సహాయ కార్యదర్శి సెగ్గెం యాకయ్య అన్నారు. అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల గ్రామాల్లో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, లింగయ్య, మధుకర్, ప్రవీణ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

కురవి: అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎస్‌కె మదార్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తూరు(జీ) శివారు బంచరాయి తండాలో జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో దేవేందర్, తావు, పాపన్న, కోబల్, భాస్కర్ పాల్గొన్నారు.

పంటకు బోనస్ అందించాలి

కేసముద్రం: ప్రతి రైతు పండించిన పంటకుగాను క్వింటాకు రూ.500 బోనస్ ప్రభుత్వం అందించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు రంగన్న, వీరన్న, యాకయ్య, కట్టయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా పార్టీ బీమా


చెక్కు అందజేస్తున్న రెడ్యానాయక్

చిన్నగూడూరు: బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. కురవి మండలంలోని జగ్యాతండాకు చెందిన భూక్య చంద్రు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పార్టీ సభ్యత్వం నుంచి రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. శనివారం మండలంలోని ఉగ్గంపల్లిలో రెడ్యానాయక్ తన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలు కుటుంబ పెద్దను కోల్పోతే కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి


మహబూబాబాద్ అర్బన్: జమాండ్లపల్లిలో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్


తొర్రూరు రూరల్: సర్వే పరిశీలిస్తున్న ఆర్డీఓ గణేశ్


నెల్లికుదురు: సర్వే పరిశీలిస్తున్న అధికారి మరియన్న

మమబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో కుటుంబ, కులగణన సర్వే శనివారం ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ సర్వే చేశారు,

నెల్లికుదురు: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న, ఎంపీడీఓ బాలరాజు, తహసీల్దార్ కోడిచింతల రాజు ఎన్యుమరేటర్లకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సర్వేను శనివారం వారు పరిశీలించారు.

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీతోపాటు గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే శనివారం ప్రారంభమైంది. డోర్నకల్‌తోపాటు గ్రామాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వేకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. మొదటి రోజు ప్రజలు తమ ఇంటికి వచ్చిన ఎన్యుమరేటర్లకు సహకరిస్తూ తమ వివరాలను అందించారు.

ఎక్కడుంటే అక్కడే వివరాలు చెప్పాలి

తొర్రూరు రూరల్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కుల గణన సర్వే వివరాలు ఎక్కడుంటే అక్కడే చెప్పాలని ఆర్డీఓ గణేశ్ కోరారు. ఆదివారం తొర్రూరు పట్టణం, ఆయా గ్రామాల్లో చేపడుతున్న ఇంటింటి సర్వేను ఆర్డీఓ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ శాంతికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పొదుపుతోనే ఆర్థిక అక్షరాస్యత

మరిపెడ రూరల్: ఆర్థిక అక్షరాస్యత పొదుపుతోనే సాధ్యమని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దల జాన్ అన్నారు. శనివారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలు, రైతులకు పొదుపు సంఘాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రగతి సేవాసమితి కోఆర్డినేటర్ పరశురాములు, అఖిల్, సువార్త, వీరభద్రం, పరశురాములు, మహేశ్వరీ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: మండలంలోని మహముద్‌పట్నం గ్రామానికి చెందిన పోలువెంకన్న అనే వ్యక్తి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ మేరకు కేసముద్రం టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.12,400లను వైద్యం కోసం అతడికి అందజేశారు. కార్యక్రమంలో చిలుముల మహేష్, పింగిలి సంతోష్, నాగుల్‌మీరా, నర్సయ్య, నాగన్న, గణేశ్, మహేష్ పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నెల్లికుదురు: 18ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కోడిచింతల రాజు కోరారు. మండలంలోని వివిధ గ్రామాలల్లో పోలింగ్ బూతులను శనివారం తహసీల్దార్ స్థానిక అధికారులతో కలిసి సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు.

జోరుగా గుట్కా విక్రయాలు

గార్ల: గార్లలో జోరుగా ప్రభుత్వ నిషేధిత అంబర్ ప్యాకెట్లు, గుట్కా ప్యాకెట్ల విక్రయాలు జరుగుతున్నా, సంబంధిత శాఖల అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి మండలంలో అంబర్లు, గుట్కా, గంజాయి సిగరేట్ల అమ్మకాలను నియంత్రించాలని మండల ప్రజలు డిమాండ్ చేశారు.

పరామర్శ..

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం పూజారి మల్లయ్య(70) అనారోగ్యంతో మృతిచెందాడు. ఈమేరకు కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రావుల మురళీ, బనిషెట్టి వెంకటేష్, రవి, అజయ్, శేఖర్ ఉన్నారు.

పలువురికి ఆదర్శంగా ఉండాలి

మహబూబాబాద్ అర్బన్: సమాజంలో పలువురికి ఆదర్శంగా ఉండాలని వికాస్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ బిక్కి ఇందిర అన్నారు. జిల్లా కేంద్రంలోని వికాస్ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమ్మగాని అరుణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు, సైకాలజిస్ట్ వీరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్వామివారి కల్యాణ వేడుకలు



డోర్నకల్: స్థానిక బ్యాంక్‌స్ట్రీట్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఆయకట్టు రోడ్డుకు మరమ్మతు చేయాలి

ఖానాపురం: మండలంలోని బండమీదిమామిడి తండా నుంచి పంట పొలాలకు, పాకాలకు వెళ్లే రోడ్డుకు మరమ్మతు చేయాలని రైతులు బోడ స్వామి, బోడ వెంకన్న, మోతీలాల్, దేవీలాల్, తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదరు రోడ్డు గుంతలమయమై బురదతో రైతులకు, ప్రయాణికులకు ఇబ్బందికరంగా పరిణమించడంతో ఆయకట్టు రైతులు శనివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో రైతులు వాగ్య, రవి, కీమ, నవీన్, సురేశ్, సంపత్, రాము, బిచ్చ, వాగ్య, నీలమ్మ, మీర సర్వర్ మియా, ఆబోతు అశోక్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దుమ్ము లేస్తోంది..!



కొత్తగూడ: కొత్తగూడ నుంచి పొగుళ్లపల్లి వైపునకు వెళ్లే ప్రధాన రహదారిపై గత సంవత్సరం బ్రిడ్జి నిర్మించారు. బ్రిడ్జికి రెండు వైపుల సుమారు 500మీటర్ల పొడవు బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. కాగా కాంట్రాక్టర్ మట్టి పోసి వదిలేశాడు. దీంతో వాహనాలు వచ్చి వెళ్లే సమయంలో దుబ్బ లేస్తోంది. వాహనం వెనుక మరో వాహనం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది అవుతోందని ప్రయాణికులు అంటున్నారు. వెంటనే కంకర పోసి బీటీ నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

ఖానాపురం: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి కోరారు. మండలంలోని ఐనపల్లి, మనుబోతులగడ్డ, బండమీది మామిడితండా, అశోక్‌నగర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి సరైన ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సీఈఓ ఆంజనేయులు, సిబ్బంది మేరుగు రాజు, కడ్దూరి వినయ్, డైరెక్టర్లు ఆబోతు అశోక్‌యాదవ్, వేములపల్లి సునీత, జాడి అచ్యుతం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక


విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

తొర్రూరు రూరల్: డివిజన్ కేంద్రంలోని మైనార్టీ గురుకుల స్కూల్‌కు చెందిన విద్యార్థినులు ఇటీవల జరిగిన హాకీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ శనివారం తెలిపారు. 10వ తరగతి చదువుతున్న సంజనా, రేవతి, శ్రావిక, మానస, మేఘన, 9వ తరగతి చదువుతున్న సుస్మిత ఎంపికయ్యారు. ఈనెల 11 నుంచి 13వరకు నిజామాబాద్‌లో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ ఉమా, కళ్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయోడిన్ లోపంతో అనేక సమస్యలు



పెద్దవంగర: అయోడిన్ లోపంతో జీవక్రియ తగ్గి అలసట, బలహీనత, బరువు పెరగడం వట్టి సమస్యలు ఎదురవుతాయని డాక్టర్ మానస అన్నారు. శనివారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయంలో పెద్దవంగర లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అయోడిన్ మూలకం గల ఉప్పు, థైరాయిడ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిరి శ్రీనివాస్, రేణుక, ప్రతినిధి రాపోలు శ్రీనివాస్, పాఠశాల ఎస్‌ఓ శ్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.